ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 02.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశ ప్రయోజనాలే ప్రధాన్యతా అంశంగా తమ ప్రభుత్వం మార్గ నిర్దేశాన్ని ఎంచుకుందని, అవినీతికి వ్యతిరేకంగా ఎడతెగని పోరాటం చేయాలనే విధానంతో ముందుకెళ్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారు.
2. సైబర్ నేరాలను అరికట్టేందుకు , తెలంగాణ రాష్ట్రాన్ని సైబర్ భద్రత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.
3. స్థానిక సంస్థలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
4. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఖాళీగా ఉన్న 3 వేల 35 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసింది.

**LS PM EARLY:**

దేశ ప్రయోజనాలే ప్రధాన్యతా అంశంగా తమ ప్రభుత్వం మార్గ నిర్దేశాన్ని ఎంచుకుందని, అవినీతికి వ్యతిరేకంగా ఎడతెగని పోరాటం చేయాలనే విధానంతో ముందుకెళ్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. అందరికీ న్యాయం చేసే విధానాన్ని తమ ప్రభుత్వం అనుసరిస్తోందని అన్నారు. పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై లోక్‌సభలో సమాధానమిస్తూ మోదీ ఈ విషయాన్ని వెల్లడించారు. తప్పుడు సమాచారం ప్రచారం చేసినప్పటికీ, లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్షం ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చిందని అన్నారు. ప్రజలు తమ ప్రభుత్వ విధానాలు, ఉద్దేశం, అంకితభావాన్ని విశ్వసించారని , అందుకే వరుసగా మూడోసారి ఎన్‌డిఎ అధికారంలోకి

వచ్చిందని అన్నారు. ప్రధాన మంత్రి ప్రసంగిస్తున్న సమయంలో ప్రతిపక్ష ఎంపీలు వివిధ అంశాలపై నిరసన తెలిపారు. స్పీకర్ ఓం బిర్లా - ప్రతిపక్షాల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ , సభా సంప్రదాయాలను పాటించాలని కోరినప్పటికి, విపక్షాలు తమ నినాదాలను కొనసాగించారు. కాగా సభలో ప్రధానమంత్రి ప్రసంగం కొనసాగుతోంది.

**NSD**

**CYBERCRIMES:**

సైబర్ నేరాలను అరికట్టేందుకు , తెలంగాణ రాష్ట్రాన్ని సైబర్ భద్రతా రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలను బలంగా ఎదుర్కోవాలని ఈ సంవత్సరంలోనే రాష్ట్రంలో దాదాపు 10 వేల ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని ఆయన చెప్పారు. నిరంతరం పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, 1-9 3-0 కాల్ సెంటర్ కలిగి ఉన్న దేశంలోని కొన్ని రాష్ట్రా ల్లో తెలంగాణ ఒకటని ఆయన అన్నారు . హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల శాంతి భద్రత విభాగాల అధికారులతో సమావేశమైన తర్వాత మాట్లాడుతూ ముఖ్యమంత్రి... మోసగాళ్ల కు చెందిన 263 కోట్ల రూపాయల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడంలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. మాదక ద్రవ్యాల వాడకం - కుటుంబాలను, వ్యవస్థను కూడా నాశనం చేస్తోందని, రాష్ట్రంలో పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగంపై ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ మహమ్మారి నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సిబ్బందిని నియమించిందని యువత - డ్రగ్స్ పట్ల ఆకర్షితులు కావొద్దని పిలుపునిచ్చారు. సినీ నటులు డ్రగ్స్ పై ఓ చిన్న వీడియో రూపొందించి ప్రతిసారీ థియేటర్లలో ప్రదర్శించాలని ముఖ్యమంత్రి కోరారు. అంతకుముందు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 14 నాలుగు చక్రాల వాహనాలు, 55 ద్విచక్ర వాహనాలను ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు.

**PN**

**పొన్నం ప్రభాకర్**

స్థానిక సంస్థలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రాష్ట్ర రవాణ , బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ , జడ్పీటిసి, ఎంపిపిలకు సన్మాన కార్యక్రమానికి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... ప్రజల సమస్యలు ఎదుర్కొనీ మంచి పేరు తెచ్చుకున్నారని జిల్లా ప్రజాప్రతినిధులను అభినందించారు. రాజకీయాలకు అతీతంగా స్నేహపూర్వకంగా , అరోగ్యకరమైన వాతావరణంలో సభ్యులు పని చేయాలని కోరారు.

పిటిసి, కరీంనగర్

**సీతక్క**

నల్లమల్ల ప్రాంతంలోని అచ్చంపేటలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క చెంచులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి... గతంలో సాగు చేసుకుంటున్న భూములను అలాగే కొనసాగించాలని కలెక్టర్, జిల్లా అటవి శాఖ అధికారులను ఆదేశించారు . కొత్తగా చెట్లను నరికి సాగు చేయవద్దని , అడవిని కాపాడి సంపద సృష్టించుకోవాలని చెంచులకు సూచించారు. రాష్ట్ర పర్యాటక , ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి పలు అభివృద్ధి పనుల్లో పాల్గొన్నారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**REDDY MINES EXHIBITION:**

న్యూఢిల్లీలోని శాస్త్రి భవన్‌లో జిల్లా మినరల్ ఫౌండేషన్ గ్యాలరీని ఈరోజు కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి , కేంద్ర సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబేతో కలిసి ప్రారంభించారు. గ్యాలరీ అనేది - ప్రధానమంత్రి ఖనిజ్ క్షేత్ర కళ్యాణ్ యోజన కింద ఏర్పడిన స్వయం సహాయక బృందం ఉత్పత్తులను, మైనింగ్ కంపెనీలు వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద స్వయం

సహాయక బృందాలకు మద్దతిచ్చే ఒక ప్రదర్శన. స్వయం సహాయక సంఘాలు రూపొందించిన స్వదేశీ వస్తువులను ఈ సందర్భంగా కిషన్ రెడ్డి అభినందించారు.

**NSD**

**CS:**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రా నున్న శాసనసభ వర్షాకాల సమావేశాలపై చర్చించేందుకు రాజ్‌భవన్‌లో గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్‌ను కలిశారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, రాబోయే వర్షాకాల సమావేశాల విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఒక రోజు తర్వాత శాంతి కుమారి గవర్నర్‌ను కలిశారు. గవర్నర్‌తో ప్రధాన కార్యదర్శి సమావేశం తో రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ విస్తరణతో పాటు అసెంబ్లీ వర్షాకాల సమావేశాల నిర్వహణ తేదీలను ఖరారు చేసే వీలుంది.

**PN**

**<u>ములుగు జిల్లా కలెక్టర్</u>**

నీతి ఆయోగ్ సూచించిన ఆరు అంశాలను గుత్తి కోయగూడాలకు అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. సంపూర్ణత అభియాన్ ను ఈనెల 4వ తేదీ నుండి కన్నాయిగూడెం మండలంలో అమలు చేయడానికి సంబంధించి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

పిటిసి, ములుగు

**TGRTC:**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఖాళీగా ఉన్న 3,035 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసింది. వీటిలో 2 వేలు డ్రైవర్లు, 743 మంది కార్మికులు , 114 డిప్యూటీ సూపరింటెండెంట్లు (మెకానిక్), 84 డిప్యూటీ సూపరింటెండెంట్లు (ట్రాఫిక్), 25 డిపో మేనేజర్లు/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్లు , 23 అసిస్టెంట్ ఇంజనీర్లు (సివిల్) , 15 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్లు, 11 సెక్షన్ ఆఫీసర్లు (సివిల్), 7 వైద్య అధికారులు (జనరల్), 7 వైద్య అధికారులు (స్పెషలిస్ట్) పోస్టులు ఉన్నాయని TGS-RTC ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్టీసీలో

వివిధ కేటగిరీల్లో 3,035 పోస్టులకు ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సంతోషం వ్యక్తం చేశారు.

**PN**

**<u>జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు</u>**

ప్రభుత్వ అధికారులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ పారదర్శకంగా ప్రజలకు సేవలను అందించాలనీ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా అధికారులతో రాంచందర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాల వివరాలను , విద్య, వైద్యం, రుణాలు, సంక్షేమ, అభివృద్ధి, రంగంలో ఎస్సీ వర్గాల ప్రజలకు అందిస్తున్న సదుపాయాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - రాంచందర్ కు వివరించారు.

**పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా**

**ED:**

అక్రమ మైనింగ్ ఆరోపణలపై నమోదైన మనీలాండరింగ్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈరోజు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ఎదుట హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి జారీ చేసిన నోటీసుపై స్పందించిన మహిపాల్‌రెడ్డి - ఈడీ ఎదుట హాజరయ్యారు.

**DESK**

**<u>ఆయిల్ ఫామ్ రాయితీ బకాయిల విడుదల</u>**

మంచిర్యాల జిల్లాలో ప్రారంభించిన ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సాహం ఇచ్చేందుకు ప్రభుత్వం రైతులకు, తోటల నిర్వహణకు రాయితీ ని విడుదల చేసింది. వీటిలో అంతర పంటల సాగుతో పాటు తోటల యాజమాన్యం, నిర్వహణ కోసం 19 లక్షల 91 వేల 745 రూపాయల నిధులు మంజూరైనట్లు ఉద్యానశాఖ అధికారిణి సహజ ఒక ప్రకటనలో తెలిపారు.

పిటిసి, మంచిర్యాల జిల్లా